నేత్రదానానికి ముందుకు రావాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు తదితరులు

నేత్రదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని తద్వారా అంధత్వాన్ని రూపుమాపవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి దాతలకు పిలుపునిచ్చారు. ఒకరి నేత్రదానంతో ఇద్దరికి జీవిత కాలపు వెలుగును ప్రసాదించవచ్చని స్పష్టం చేశారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యాన గత నెల 25 నుంచి నిర్వహించిన 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు ర్యాలీని జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. మగటపల్లి కళ్యాణ్ ఐ కలెక్షన్ సెంటర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జెసిఐ నిర్వహించిన ర్యాలీ అనంతరం ఏడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వంతో బాధపడుతున్న చిన్నారులకు దాతలు అందించే నేత్రాలు వారి జీవితాల్లో వెలుగును నింపుతుందన్నారు. నేత్రదానం అంటే చాలా మందిలో అపోహ ఉందని, మరణించిన వ్యక్తి నుంచి కార్నియాను మాత్రమే సేకరించి అంధులకు అమర్చడం ద్వారా ఇద్దరికి కంటిచూపును ప్రసాదించవచ్చని వివరించారు. తమ నేత్రాలను దానం చేయాలనుకునే వారు సమీప ప్రభుత్వాస్పత్రిలో లభించే నేత్రదాన ప్రతిజ్ఞా పత్రంలో తమ పేరు, వివరాలను నింపి అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ త్రినాథరావు, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి కంటి విభాగాధిపతి నిర్మల్ జ్యోతి, పారామెడికల్ ఆప్తాలమిక్ అధికారులు, ఆశావర్కర్లు, సామాజిక కార్యకర్త మంత్రి వెంకటస్వామి, పెంకి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సాగు సందేహమే

- 70 వేల ఎకరాల్లో పంటలు వేయని పరిస్థితి
- 59 వేలకు పైగా ఎకరాల్లో సాగు కాని వరి
- ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు
- జిల్లాలో ఆరు మండలాల్లో కరువుఛాయలు

సెప్టెంబరు రెండో వారం పూర్తవుతున్నా, రైతులు పూర్తిస్థాయిలో విత్తనాలు వేయలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నా, సాగు లక్ష్యాన్ని గట్టెక్కించే పరిస్థితులు కనపడడం లేదు. జిల్లాలో నేటికీ ఆరు మండలాలు తీవ్ర వర్షపాతం లోటులోనే కొనసాగుతున్నాయి. సాధారణ వర్షపాతం నమోదైన ప్రాంతాల్లోనూ పరిస్థితులు క్లిష్టతరంగానే ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 70 వేల ఎకరాల్లో పంటలు సాగవ్వలేదని వ్యవసాయశాఖ నివేదికలు చెప్తున్నాయి. అందులో వరి పంటే 59 వేల ఎకరాలకు పైగా ఉంది. పంటలు సాగయినట్లు లెక్కలు చెప్తున్నా, కొన్నిచోట్ల ఎండిపోతున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో అన్నిరకాల పంటలు కలిపి 4,37,165 ఎకరాల సాగు లక్ష్యంగా నిర్దేశించుకోగా 3,67,531 ఎకరాల్లో (84 శాతం) పంటలు వేశారు. వరి పంటను 3,98,750 ఎకరాల్లో వేస్తారని అంచనా వేయగా, ఇప్పటివరకు 3,39,468 ఎకరాల్లో (85 శాతం) సాగైంది. మొక్కజొన్న పంటను ఈ సంవత్సరం 26,375 ఎకరాల విస్తీర్ణం వేయాలని అనుకోగా, 23,593 ఎకరాల్లో (89 శాతం) వేశారు. పత్తి పంటను 4,620 ఎకరాల్లో వేయాలనుకోగా 2,675 (58 శాతం) మేర వేశారు. చెరుకు పంటను 4,550 ఎకరాల మేర వేస్తారని అంచనా వేయగా 1,320 ఎకరాలు (29 శాతం) మేర వేశారు. కందులు 335 ఎకరాల్లో వేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకోగా, ఇప్పటివరకు 93 ఎకరాలు (28 శాతం) మేర సాగవుతోంది. వేరుశనగ 1333 ఎకరాల మేర సాగు లక్ష్యం కాగా, ప్రస్తుతం 273 ఎకరాల్లో (20 శాతం) వేశారు. ప్రస్తుత ఖరీఫ్‌లో 253 ఎకరాల్లో పెసలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 13 ఎకరాలు (ఐదు శాతం), మినుములు 273 ఎకరాల్లో రైతులు విత్తనాలు వేస్తారని అంచనా వేయగా ఇప్పటివరకు పది (నాలుగు శాతం) ఎకరాల్లోనే వేయగలిగారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో దుర్భిక్ష పరిస్థితులు

జిల్లాలో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గంలోని కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో కలిపి మొత్తం 33,723 ఎకరాలు సాధారణ సాగుగా ఉంది. ఇప్పటివరకు 16,653 ఎకరాల్లోనే (49.38 శాతం) పంటలు వేయగలిగారు. వరి పంట సాధారణ సాగు 33,660 ఎకరాలు కాగా, ప్రస్తుతం 17,048 ఎకరాల్లో వరి (50.65 శాతం) వేయగలిగారు. దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కుంటున్న నియోజకవర్గాల్లో టెక్కలి కూడా ఉంది. నియోజకవర్గంలో అన్నిరకాల పంటలు కలిపి మొత్తం 75,915 ఎకరాల్లో పంటలు వేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకోగా 64,603 ఎకరాల్లో వేయగలిగారు. వరి పంట 75,578 ఎకరాల్లో వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 11,438 ఎకరాల్లో విత్తనాలు పడలేదు.

నియోజకవర్గాల వారీగా పంటల పరిస్థితి ఇలా...

నియోజకవర్గం	పంటలు వేయని భూముల విస్తీర్ణం (ఎకరాల్లో)	వరి వేయని భూముల విస్తీర్ణం (ఎకరాల్లో)
ఆమదాలవలస	8,093	5,595
ఎచ్చెర్ల	8,428	3,453
ఇచ్ఛాపురం	17,070	17,048
నరసన్నపేట	9,575	8,360
పలాస	3,165	2,988
పాతపట్నం	7,295	6,710
శ్రీకాకుళం	4,570	3,815
టెక్కలి	11,438	11313
మొత్తం	**69,634**	**59,282**

ఆరు మండలాల్లో కరువుఛాయలు

జిల్లాలో ఇప్పటివరకు కురిసిన వర్షపాతం మేరకు ఆరు మండలాల్లో కరువుఛాయలు అలుముకున్నాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గం నాలుగు, పలాస, ఎచ్చెర్ల మండలాల్లో చెరొక మండలాలు ఉన్నాయి. వాటిలో కవిటి (47.6 శాతం), ఇచ్ఛాపురం (44.2 శాతం), కంచిలి (43.7 శాతం), సోంపేట (34 శాతం) మండలాలు తీవ్ర వర్షపాతం లోటును ఎదుర్కొంటున్నాయి. మిగిలిన రెండింటిలో నందిగాం (24.7 శాతం), జి.సిగడాం (23.7 శాతం) లోటులో ఉన్నాయి.

ఓటమి భయంతో శవ రాజకీయాలు

నరసన్నపేట : వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని ముందే గ్రహించిన చంద్రబాబు నాయుడు, అతని కుమారుడు లోకేష్ శవ రాజకీయాలు చేసైనా లబ్ధి పొందడానికి తాపత్రయపడుతున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. జనం ఛీ కొడుతున్నా వాళ్లకు బుద్ధి రాలేదని విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో సంఘ విద్రోహశక్తులు, రౌడీషీటర్లు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి దాడులకు తెగబడుతున్నారని, భీమవరం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గెలుస్తామన్న నమ్మకం ఏకోశాన లేని వారు మాత్రమే హింసను ప్రేరేపించి అలజడులు సృష్టించాలని ప్రయత్నిస్తారని... ఇప్పుడు చంద్రబాబు, లోకేష్ చేస్తున్నదీ అదేనని తెలిపారు. పుంగనూరులో చంద్రబాబు కనుసన్నల్లో దౌర్జన్యాలకు తెగబడగా, భీమవరంలో లోకేష్ ప్రోద్బలంతో ఘర్షణలు పేట్రేగిపోయాయని పేర్కొన్నారు. పుంగనూరు, భీమవరంలో హింసను ప్రేరేపించడమే కాకుండా, లా అండ్ ఆర్డర్‌ను సవ్యంగా నిర్వహిస్తున్న పోలీసులపై దాడి చేసి, వారి రక్తం కళ్ల చూశారని పేర్కొన్నారు. పోలీసులు సహనం కోల్పోయి కాల్పులు చేస్తే శవ రాజకీయం చేయాలని బాబు, కొడుకుల తాపత్రయమనేది స్పష్టమవుతోందని తెలిపారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి కులాలు, మతాలను రెచ్చగొట్టి.. ఆ మంటల్లో రాజకీయంగా చలి కాచుకోవాలన్నదే వారి తాపత్రయమని దుయ్యబట్టారు.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA.
I.P 6/2021

Between: **Nemalapuri Dasaradharao** --Petitioner
And: **Sasumana Ramayya and 91 others** --Respondents

To,
R-19. Gorle Deenabandhu, S/o late Boddayya, aged 63 years, retired employee, residing of Door No 10-83, Garudakhandi village and Post,Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-20. Paila Jogarao, S/o Appanna, aged 45 years, cultivation, residing of Door No 9*-200, Patha Jagadevupuram Colony, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-24. N. Paparao, S/o not know, aged 55 years, Auto driver, residing of Door No 9-45, Chinnabadam village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-31. Nandigam Jayalashmi, D/o Ramulu late, aged 58 years, house wife, residing of Door No30-21, Garudakhandi village and Post,Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-33. B. Ravanammma, w/o not know, aged 70 years, house wife, residing of Door No 32-45, Patha Jagadevupuram Colony, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-34. Bammidi Krishnarao, S/o not know, aged 50 years, cultivation, residing of Door No 2-40, Bonthu kothuru village, B Tarla Post, Palasa Mandal/Tahsil,Srikakulam Dist.
R-38. Ashok Master, S/o not know, aged 45 years, Private teacher, residing of Door No 10-23, Laxmipuram village, Brhmanatarala Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-39. Sankar Master S/o not know, aged 45 years, Private teacher, residing of Door No 45--23, Kothuru village, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-40. Bujji, S/o not know, aged 40 years, Mechanic, residing of Door No 2-56, Chinnabadam village,and Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-42.T. Anandu, S/o not know, aged 38 years, Business, residing of Door No 8-95, Narisipuarm village, and Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-43.S. Jothi, W/o not know, aged 38 years, House wife, residing of Door No 1-5, J Naryanapuram village,and Post, Kanchili Mandal/ Tahsil, Srikakulam Dist.
R-44. Burla Srinu, S/o not know, aged 45 years, cultivation, residing of Door No 3-21, Kistupuram village, and Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-49. Gaja rao Ravi, S /o not know, aged38 years, Private teacher, residing of Door No 10-11, Lingupuram village Post, Meliyaputti Mandal/ Tahsil, Srikakulam Dist.
R-51.Uppada paparao, S /o not know, aged 35 years, Police, residing of Door No 14-20, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-52.Guruvalli someswararao, S /o not know, aged 38 years, business, residing of Door No 13-20, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-57.Padala Jani, s/o not know, , aged 40 years, Auto driver, residing of Door No 3-120, Pesrapadu village, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-58. Y. Yogi s/o not know, aged 40 years, Cultivations, residing of Door No 10-34, Tallabhara Village, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-59. N. Venkatarao, s/o not know, , aged 50 years, Auto driver, residing of Door No 18-34, Tallabhara Village, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
60. Kadambal Dilleswararao, s/o not know, aged 45 years, Business, residing of Door No 45-24, Vajrapukotthuru Village, Mandal/ Tahsil, Srikakulam Dist.
64. B. Jenukulu, s/o Nandieswara rao,, aged 54 years, Private employed, residing of Door No 1-39, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist..
R-66. D.Ramababu, s/o not know, , aged 55 years, Ex army, residing of Door No 20-120, Near Petrol bunk Old NH5, Kasibugga town, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-75. Savara Krishna, S/o Devadu, aged 28 years, Private employee, residing of Door No32--30, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist..
R-76. Bammidi yoganadham, S/o Sarveswararao, aged 36 years, railway employee, residing of Door No 30-50, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-79. G. Bhaskararao, S/o not know, aged 34 years, business, residing of Door No 9-34, Patha Jagadevupuram Colony, Garudakhandi village Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-80. P. Krishna, S/o not know, aged 30 years, business, residing of Door No 19-4, Brahmanataral village, Pedda veedhi,Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.
R-81. K. Nagaraju, S/o not know, aged 36 years, Business, residing of Door No 22-3, Chinnabadam village, and Post, Palasa Mandal/ Tahsil, Srikakulam Dist.

Whereas the above named petitioners has applied to this court praying to adjudge him as insolvents against you and some others, you are hereby summoned to appear in this Court in person or by a Advocate duly instructed and able to answer all material questions relating to the petition on 11th day of September , 2023 at 10-00 A.M. to answer the claim, and at the day fixed for your appearance is appointed for the final disposal of the petition. .

Take notice that in default of your appearance on the day and hour before mentioned. The petition will be heard and determined in your absence.

//BY ORDER//

Date: 09-09-2023
Sompeta.

SRI G. YOGESH
ADVOCATE,
SOMPETA.

అధికారులు అందుబాటులో ఉండాలి

'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - లావేరు

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో మండలస్థాయి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 39 వినతులను స్వీకరించారు. కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో మిశ్రమ స్పందన లభించింది. మండలంలో రహదారులు నిర్మించాలని, మండల పరిషత్ కార్యాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని, జగనన్న ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. లావేరుకు చెందిన పలువురు జగనన్న ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గతంలో గ్రామానికి దూరంగా కొండ దగ్గర కేటాయించారని, తమకు గ్రామానికి అందుబాటులో ఉండే విధంగా ఇళ్లు ఇవ్వాలని పలువురు కోరారు. ఇళ్లు నిర్మించినా బిల్లులు చెల్లించలేదని మరికొందరు వినతిపత్రాలు అందజేశారు. భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. రణస్థలం నుంచి వేణుగోపాలపురానికి రహదారి వేయాలని గుమ్మాడం పంచాయతీ ప్రజలు గుర్రాలపాలెం గ్రామాన్ని ప్రత్యేక రెవెన్యూగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అదపాక నుంచి పైదాయవలస వరకు ఆర్‌టిసి బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. తాళ్లవలస, తమూరు గెడ్డ వాగు గండి పూడ్చాలని తాళ్లవలస గ్రామస్తులు వినతిపత్రాలు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారానికోసారి సమావేశాలు నిర్వహించి గర్భిణులకు, బాలింతలకు పౌష్టిహారాన్ని సక్రమంగా అందించాలని ఎఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. ఎనిమిది రకాల సర్వీసుల్లో వెనుకబడి ఉన్నారని, దీనిని సరిదిద్దుకుని సక్రమంగా సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌పి జి.ఆర్ రాధిక, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఎంహెచ్‌ఒ బొడ్డేపల్లి మీనాక్షి, డిఆర్‌ఎడి పీడీ విద్యాసాగర్, జెడ్‌పి సిఇఒ వెంకటరమణ, ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ జయదేవ్, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, తహశీల్దార్ దిలీప్‌చక్రవర్తి, ఎంపిడిఒ కె.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

వర్షాల్లేక రైతులు నష్టపోయే పరిస్థితి రాకూడదు

- వెదలు వేయించి ఈ-క్రాప్‌లో నమోదు చేయించాలి
- పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు
- శివారు భూములకు తొలుత సాగునీరు
- అధికారులకు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వర్షాల్లేక రైతులు పంటలు నష్టపోయే పరిస్థితి రాకూడదని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన నీటిపారుదల, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలు వేయలేని చోట వెంటనే వెదలు వేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాల్లేక పంట పోయినా ఇన్సూరెన్స్ వచ్చేలా ఈ-క్రాప్‌లో వాటిని నమోదు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. సాగునీటిని రైతులకు అందించేలా నీటిపారుదలశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. షట్టర్లు, పూడిక, గుర్రపుడెక్క వంటి సమస్యలతో సాగునీరు అందించేందుకు తలెత్తుతున్న సమస్యల దృష్ట్యా తాత్కాలిక చర్యలు చేపట్టేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని నీటిపారుదలశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రానున్న రెండు వారాలు శివారు భూములపై అధికారులు దృష్టిసారించాలన్నారు. సాగునీటి సరఫరాలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి రూ.పది కోట్లతో తాత్కాలిక పనులు చేపట్టేలా ప్రతిపాదనలు తమకు సమర్పిస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. జిల్లాలో ఈ-క్రాప్ నమోదు, ఇకెవైసి తక్కువగా ఉందని దీనిపై వ్యవసాయాధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పశు సంపద, పశువులకు నష్టపరిహారం వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గ పరిధిలో శివారు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరందించాలన్నారు. టెక్కలిలో 16 లిఫ్టులు పెట్టినా ఫలితం లేదని, నీరివ్వని ఎత్తిపోతల పథకాలతో ప్రజలను మోసం చేయడమేనని చెప్పారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ శివారు ప్రాంతాలకు నీళ్లిచ్చిన తర్వాతే ఎత్తిపోతలకు పథకాలకు నీరు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వంశధార కాలువల నిర్వహణ, గుర్రపుడెక్క తొలగింపు వంటి సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు మాట్లాడుతూ వంశధార కుడి, ఎడమ కాలువల్లో గుర్రపుడెక్క తొలగింపు, కాలువల అడుగున కాంక్రీట్ పనుల కోసం గతంలో రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, వాటి మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీటికి అడ్డంగా ఉన్న కాజ్‌వేలను తక్షణమే తొలగించాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రానున్న రెండు వారాలు సాగునీటిని శివారు ప్రాంత భూములకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇ-క్రాప్, ఈకెవైసి నమోదులో జిల్లా వెనుకంజలో ఉందని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి శతశాతం పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి, జిల్లా నీటిపారుదల సలహా మండలి, డిసిసిబి చైర్మన్లు శిమ్మ నేతాజీ, చల్లా అలివేలుమంగ, కె.రాజేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వంశధార పర్యవేక్షక ఇంజినీర్ డోల తిరుమలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.శ్రీధర్, నీటిపారుదల సలహా మండలి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, నీటిపారుదలశాఖ అధికారులు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

మాట్లాడుతున్న జీడి కార్మిక సంఘం కార్యదర్శి తాతయ్య

'జీడి' చర్చలు సఫలం

నేటి నుంచి తెరుచుకోనున్న పరిశ్రమలు

పలాస : జీడి పరిశ్రమల సంఘం, జీడి కార్మికుల సంఘాల మధ్య తలెత్తిన విభేదాలు సమసిపోయాయి. జీడిపరిశ్రమల సంఘ కార్యాలయంలో వ్యాపారులు, కార్మిక సంఘ నాయకుల మధ్య శుక్రవారం నిర్వహించిన చర్చలు సఫలం కావడంతో శనివారం నుంచి జీడి పరిశ్రమలు తెరుచుకోనున్నాయి. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందామని భావించడంతో చర్చలు కొలిక్కి వచ్చాయి. ఇప్పటివరకు చేసిన పరస్పర ఆరోపణలు వెనక్కి తీసుకోవడంతో సమస్య పరిష్కారానికి అడుగులు ముందుకు పడ్డాయి. ఈ సందర్భంగా జీడి పరిశ్రమల సంఘం అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్, కార్యదర్శి కెవి శివకష్ణ, కోశాధికారి పట్నాన రవికాంత్ మాట్లాడుతూ తమ సమస్యలపై కార్మిక సంఘ నాయకులు సానుకూలంగా స్పందించి పరిష్కరించడానికి చొరవ తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు భీమారావు, బొమ్మాళి తాతయ్య మాట్లాడుతూ ఇరు సంఘాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని, చిన్న పొరపొచ్చాలు వచ్చినా సంఘపరంగా పరిష్కరించుకోవడం ఉత్తమమన్నారు. కార్యక్రమంలో మల్లా శ్రీనివాసరావు, శాసనపురి మురళీకృష్ణ, బి.నారాయణరావు, కొత్తకోట తిరుమలరావు, కోట్ని శశి, ఎస్.సతీష్ కుమార్, బొంపల్లి సింహాచలం, ఆదినారాయణతో పాటు కార్మికులు, వ్యాపారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వ్యవస్థకే కళంకం

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి.సీతారాం

ప్రజాశక్తి - రణస్థలం రూరల్

రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలన చేయాలంటే స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. స్థానిక వెంకటేశ్వర కళ్యాణ వేదిక వద్ద ఐసిడిఎస్ సిడిపిఒ సిహెచ్.ఝాన్సీబాయ్ ఆధ్వర్యాన స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ, విద్యా కార్యదర్శులతో బాల్య వివాహాలు నిలుపుదలలో ప్రజాప్రతినిధులు, వార్డుల సచివాలయాల కార్యదర్శుల పాత్రపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లోని అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, బాలలతో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, సంఘాలతో పలు కార్యక్రమాలను రూపొందించామన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం జిఒ నంబరు 31 అమల్లోకి తీసుకొచ్చిందని తెలిపారు. వార్డు మహిళా సంక్షేమ కార్యదర్శులకు కన్వీనర్లుగా బాధ్యతలను అప్పగించామన్నారు. ఈ నేపథ్యంలో మహిళా పోలీస్ సిబ్బందితో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి బాల్య వివాహానికి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి చర్యలు చేపట్టాలని పోలీసులు, అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బాల్య వివాహ నిరోధక చట్టం విధి విధానాలు, శిక్షలు, జరిమానాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ రూపొందించిన బాల్య వివాహాల నిలుపుదలలో స్థానికసంస్థల ప్రజాప్రతినిధుల సహకారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో రణస్థలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, వైస్ ఎంపిపి భుజంగరావు, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వెంకటరమణ, తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, ఎంపిడిఒ రమణమూర్తి, ఎస్ఐ రాజేష్, ఎంఇఒ లావణ్య, బాలల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గొండు సీతారాం

హామీలన్నీ అమలు చేసిన ఘనత మాదే

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - గార

పాదయాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత తమదేనని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని కొమరవానిపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో సంస్కరణలు, పాలనకు సంబంధించి మెరుగైన మార్పులు జన జీవన స్రవంతిని తెలుసుకునేందుకు వచ్చామన్నారు. జగన్ పాదయాత్రలో వచ్చినప్పుడు చెప్పినవన్నీ, వాటితో పాటే పరిశీలనలో ఉన్న మరికొన్నింటినీ జత చేసి తూచ తప్పకుండా అమలు చేశారని చెప్పారు. దేశంలో ఇంకే రాష్ట్రాలు మన రాష్ట్రం మాదిరిగా సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. ఏనాడైనా పేద వారి కోసం ఎకరా భూమి చంద్రబాబు కొన్నారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 20 వేల మందికి సొంతింటి కల నెరవేర్చామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పథకం వర్తించాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు దండం పెట్టి మోకరిల్లాల్సి వచ్చేదన్నారు. ఈరోజు పథకాలకు ఎవరి సిఫార్సు లేకుండా అర్హతే ప్రామాణికంగా సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్నాయని చెప్పారు. 14 ఏళ్ల పాటు అధికారం అందుకునే అవకాశం చంద్రబాబుకు ఇస్తే ఆయన ఏమీ చేయలేదని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ ఒక్క అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్నా, ఆయన మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మేలు చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కొమరవానిపేటలో వైసిపి హయాంలో రూ.9.2 కోట్లను అభివృద్ధి పనులకు వెచ్చించామని వివరించారు. గ్రామంలో మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే శ్మశానవాటిక సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, ఎంపిపి గొండు రఘురాం, నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణ, తహశీల్దార్, ఎంపిడిఒ, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

డ్వామా పీడీ చిట్టిరాజు

ప్రజాశక్తి- ఆమదాలవలస

విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని, పొరపాట్లు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు క్షేత్రస్థాయి సిబ్బందికి, టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. పట్టణంలోని ఉపాధి హామీ కార్యాలయం వద్ద 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వంద రోజుల పనిని కూలీలకు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఎం.బుక్‌లో రికార్డు చేయకుండా డబ్బులు ఎలా చెల్లించారని సిబ్బందిని ప్రశ్నించారు. రామచంద్రాపురంలో వెల్‌నెస్ సెంటర్ నిర్మాణానికి సిమెంట్ బస్తాలు తీసుకువెళ్లి నిర్మాణం చేపట్టకపోవడంపై ఫిర్యాదులు రావడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కులపేటలో గత టిడిపి ప్రభుత్వంలో మంజూరైన మినీ గోకులాల బిల్లులను ఎందుకు చెల్లించలేదని మాజీ విప్ కూన రవికుమార్ అధికారులున ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడం వల్ల బిల్లులు చెల్లించడం జరగలేదని అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీ చేపట్టేటప్పుడు ప్రజా ప్రతినిధులను, కూలీలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రజావేదిక తూతూమంత్రంగా నిర్వహిస్తే ఎలా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో విఎిఒ లవరాజు, ఎస్ఆర్‌పి దాసు, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, ఎపిఒ సురవరపు లక్ష్మీనరసమ్మ, ఇసి గట్టి రాము, ఎంపిటిసి అన్నపు భాస్కరరావు, సర్పంచ్‌లు సనపల చెల్లంనాయుడు, గొండు రమణ, నేతింటి జ్యోతి పాల్గొన్నారు.

లోకేష్‌తో శిరీష మాటామంతీ

ప్రజాశక్తి- పలాస

లోకేష్‌తో మాట్లాడుతున్న శిరీష

నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు సంఘీభావంగా మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతు శిరీషతోపాటు నియోజకవర్గం పరిధిలో ఉన్న సుమారు 100 మంది టిడిపి నాయకులు పాలకొల్లు నియోజకవర్గం చించునాడ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. పలాస నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయని నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. నారా లోకేష్‌ను కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్, పార్లమెంటు ఉపాధ్యక్షులు సాంబమూర్తి, పలువురు పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సాధికారిక రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు.

'భవిష్యత్‌కు గ్యారంటీ'పై విస్తృత ప్రచారం

టెక్కలి : టిడిపి ధికారంలోకి వస్తే చేపట్టనున్న భవిష్యత్‌కు బాబు గ్యారంటీ పోస్టర్లను గ్రామస్థాయిలో పంపిణీ చేయాలని మండల పార్టీ నాయకులు బగాది శేషగిరి అన్నారు. ఈ మేరకు టిడిపి నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఏ కుటుంబానికి ఏ మేరకు లబ్ధి చేకూరుతుందనే విషయం వివరించాలన్నారు. సమావేశంలో మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, మామిడి రాము, మట్ట పురుషోత్తం, బెహరా ఖాళీ, పోలాకి షణ్ముఖరావు, మల్లా బాలకృష్ణ, రెయ్యి ప్రీతీష్‌చంద్, దల్లి ప్రసాద్‌రెడ్డి, కోళ్ల లవకుమార్, కోళ్ల కామేష్, మల్లిపెద్ది మధు, సోడిమూడి కిరణ్ పాల్గొన్నారు.

'లల్లూ'కి సముచిత స్థానమేది?

అసంతృప్తిలో కేడర్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

జగన్‌తో 'లల్లూ' (ఫైల్)

తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 2004లో కాంగ్రెస్ పార్టీ హయాంలో నరేష్‌కుమార్ అగర్వాల్ (లల్లూ) చరిత్ర సృష్టించారు. తదనంతరం వైసిపిలో చేరారు. అయితే ఇటీవల కాలంలో ఆయనకు సముచిత స్థానం దక్కలేదు. ఈ నియోజకవర్గంలో 1957 నుంచి ఇప్పటి వరకు నిర్వహించిన 15 ఎన్నికల్లో కేవలం రెండుసార్లు మాత్రమే 1972లో ఉప్పాడ రంగబాబు (కాంగ్రెస్), 2004లో నరేశ్ కుమార్ అగర్వాల్ (కాంగ్రెస్) విజయం సాధించారు. టిడిపి స్థాపన తరువాత టిడిపికి కంచుకోటగా అయిపోయింది. అయితే ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో వైసిపి జెండా ఎగురవేయాలని అధిష్టానం గట్టి పట్టుదలతో ఉంది. అందులో భాగంగా జిల్లాలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో భారీగా నామినేటెడ్ పదవులు కట్టపెట్టింది. ఏ తరగతి నుంచీ వ్యతిరేకత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని పదవులను కట్టబెట్టింది. కానీ, నామినేటెడ్ పదవులు పొందిన నేతల్లో ఒకరిద్దరు మినహా మిగిలిన వారు పార్టీ బలోపేతానికి ఎందుకూ ఉపయోగ పడడం లేదని విమర్శలు వ్యక్తవుతున్నాయి. ఇచ్ఛాపురం నియోజికవర్గంలో గట్టి పట్టు, బలమైన క్యాడర్ ఉన్న మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్‌కి మాత్రం ఎటువంటి నామినేటెడ్ పదవి కట్టబెట్టకపోవడం ఆయన కేడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బలమైన నేతకు పార్టీ పెద్దలు ఎటువంటి పదవి ఇవ్వకపోవడం విమర్శలకు దారితీసింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక సభ్యులుగా గతంలో ప్రకటించారు. సభ్యుల నియామకంపై న్యాయస్థానంలో కేసు పెండింగ్‌లో ఉండడంతో ఆ పదవీ దక్కలేదు. తాజాగా కొత్త బోర్డు సభ్యుల నియామకంలో లల్లూకి స్థానం దక్కలేదు. కీలకమైన నేత ఖాళీగా ఉండడంతో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని అనుచరవర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన పాఠశాల క్రీడా పోటీల ఎంపిక

ప్రజాశక్తి- కవిటి

కవిటి : ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

గత రెండు రోజులుగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న పాఠశాల క్రీడా పోటీల ఎంపికలు శుక్రవారంతో ముగిశాయని క్రీడా నిర్వాహకులు ఎం.ఎస్.ఒ పి కృష్ణ తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో 9 క్రీడల్లో బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన వారు ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని కృష్ణ తెలియజేశారు. ఈ పోటీలు దిగ్విజయం కావడానికి కషి చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విధులు నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులకు కతజ్ఞతలు తెలిపారు.

వజ్రపుకొత్తూరు: క్రీడల్లో విద్యార్థులు వ్యక్తిగత ప్రతిభ కనబరచాలని వజ్రపుకొత్తూరు వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వర రావు అన్నారు. శుక్రవారం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఖోఖో జట్టు ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ విశ్వాసంతో విద్యార్థులు క్రీడల్లో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం స్కూల్ గేమ్స్ నిర్వహించి ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేసి మరింత మెరుగుపెట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు గజేంద్ర చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెక్కలి : మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీల్లో భాగంగా జట్లు ఎంపిక చేసినట్లు నియోజకవర్గ క్రీడా ఇన్‌ఛార్జి బాడాన నారాయణరావు శుక్రవారం తెలిపారు. అండర్-14, 17 బాలబాలికల జట్లు ఎంపిక చేపట్టామన్నారు. వాలీబాల్, టెన్నీకాయిట్, యోగ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు జట్టులు ఎంపిక చేపట్టామని అన్నారు. ఎంపికైన జట్టుని మండల విద్యాశాకాధికారులు దల్లి తులసిరావురెడ్డి, దాసుపురం చిన్నారావులు అభినందించారు. ఈ ఎంపికల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణరాజా, కె.కె.రామిరెడ్డి, ఆదిశేషు, జగ్గమ్మ, సుర్యకాంతం, నీలకంఠేశ్వరరావు, జగదీష్, ఆలివేణి, నీలయ్య, అనిల్ పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా

బిజెపి అధ్యక్షులుగా 'ఎన్ఇఆర్'

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఎన్ఇఆర్

భారతీయ జనతాపార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా నడుకుదిటి ఈశ్వరరావుని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి జాబితాను శుక్రవారం విడుదల చేశారు. ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి కన్వీనర్‌గా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఈశ్వరరావు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సామాజికవేత్త అయిన ఎన్ఇఆర్‌కు విజయనగరం జిల్లా బిజెపి పార్టీ పగ్గాలు అప్పగించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బిజెపి బలోపేతానికి ఎన్ఇఆర్ సేవలు మరింత దోహదపడతాయని ఆ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ఇఆర్ మాట్లాడుతూ బిజెపి తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ మేరకు పురందేశ్వరికి అభినందనలు తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

శ్రీకాకుళం : ఈ ఏడాది విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐటిఐలో చేరేందుకు మొదటి మూడు విడతల ప్రవేశాల తరువాత మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అసిస్టెంట్ డైరెక్టర్ వై.రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు www.iti.ap.gov.in అనే వెబ్‌సైట్‌లో ఈ నెల 19లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలను తీసుకుని ఈ నెల 20న మీ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐల్లో సరిచేయించుకోవాలన్నారు. 22న జిల్లా కేంద్రంలోని ఐటిఐలో ఉదయం 9 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒరిజినల్ అర్హత ధ్రువపత్రం, రెండో ఫొటో, తదితర ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సమీక్షిస్తున్న సువర్ణ

జిల్లాలో గ్రంథాలయాలను సందర్శించే పాఠకుల సౌకర్యార్థం బడ్జెట్ అంచనాలను తయారు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువ్వారి సువర్ణ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయ, వ్యయాలతో కూడిన బడ్జెట్ శుక్రవారం పరిశీలన ఆమోదం నిమిత్తం కమిటీ సమావేశం నిర్వహించారు. సిబ్బంది జీతభత్యాలు, పెన్షన్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాలు, కంప్యూటర్, లైబ్రరీ పుస్తకాలు, న్యూస్ పేపర్లు, జిల్లాలో ఉన్న గ్రంథాలయాలు మెంటెనెన్స్, గెస్ట్ లెక్చరర్లు, సెమినార్లు, తదితరమైన వాటి అంచనాలతో రూ.10,24,44,810 బడ్జెట్‌తో కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో సభ్యులు అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎల్.వెంకటరమణ, డిపిఆర్ఒ కె.బాలమాన్ సింగ్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజ్, విద్యా శాఖ పర్యవేక్షకులు ఎ.వి.పట్నాయక్, డిప్యూటీ లైబ్రేరియన్ వి.శంకరరావు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి జగన్

పోలాకి : పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

పోలాకి : ప్రజలకు ఇచ్చిన మాట శత శాతం నిలబెట్టుకునే వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన నాయకులు ఆ రోజు పాదయాత్రలో మాట ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాలు ద్వారా నేటికి 98 శాతం అమలు చేశారని అన్నారు. మన ముఖ్యమంత్రి యువకుడు చేసే సుపరిపాలన చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు లేనిపోని అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన 186 పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయిడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, వైస్ ఎంపిపి కె. తాతారావు, ఎంపిడిఒ ఉషశ్రీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మున్సిపాలిటీ బెల్లుపడ కాలనీ 3 సచివాలయం పరిధిలోని 14,15 వార్డులో 15 నూతన కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. కొత్తగా మంజూరైన లబ్ధిదారులను వార్డు కౌన్సిలర్లు చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ పిలక ఈశ్వరి, 15వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయ్, 14వ వార్డు కౌన్సిలర్లు లక్ష్మి, సచివాలయం సెక్రెటరీస్, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుర్తుతెలియని మృతదేహం

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం రైలు నిలయంలోని వెయిటింగ్ హాల్‌లో గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెందారు. మృతుడి వయసు 50 ఏళ్లు ఉంటుంది. సిమ్మెంట్ కలర్ టీ షట్టు, నలుపుపై తెల్లని చారలు ఉన్న ప్యాంట్ కలిగి ఉన్నాడు. మృతుడు ఎక్కడ నుంచో వచ్చి ఇక్కడ అనుమానస్పదంగా మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడు నోటి నుంచి నురగకూడా ఉందని స్థానికులు చెబుతున్నారు. మధ్యాహ్నం ఇఎంయు రైలుకు టిక్కెట్లు ఇచ్చేందుకు వచ్చిన బుకింగ్ క్లర్కు మృతదేహాన్ని చూసి వెంటనే పలాస జిఆర్‌పి పోలీసులకు సమాచారం అందజేశారు.

ఆర్‌బికెలో ఎరువుల చోరీ

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని గుత్తావల్లి రైతు భరోసా కేంద్రంలో 24 బస్తాల డిఎపి ఎరువులు చోరీ అయ్యాయి. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రెండు రోజుల క్రితం రైతు భరోసా కేంద్రంలో 24 డిఎపి బస్తాలు చోరీకి గురయ్యాయని అగ్రికల్చర్ అసిస్టెంట్ పైడి కృష్ణారావు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు గ్రామానికి వెళ్లి పెద్దలతో విచారణ చేపట్టారు. దీనిపై మండల వ్యవసాయశాఖ అధికారి వి.రాజేశ్వరరావు వద్ద ప్రస్తావించగా,,, చోరీకి గురైన మాట వాస్తవమేనని అన్నారు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది చేతివాటం చూపించారన్న ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా వ్యవసాయాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అవకతవకలు జరుగుతున్నాయని బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

పెన్షన్లు చెల్లించాలి

శ్రీకాకుళం : పెన్షనర్లకు ఈ నెల పెన్షన్లను త్వరగా చెల్లించాలని పెన్షనర్ల సంఘం ప్రతినిధి బొనిగి భాస్కరరావు ఒక ప్రకటనలో కోరారు. గత నాలుగేళ్లుగా 1న పెన్షన్లు అందిన దాఖలాలు లేవన్నారు. సకాలంలో పెన్షన్లు అందకపోవడంతో అప్పులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మందులు, నిత్యవసర సరుకులు కొనుగోలుకు ఇబ్బందు పడుతున్నామని వాపోయారు. సకాలంలో పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఉపాధ్యాయులను నియమించాలి

ఎంపిపికి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నందిగాం: మండలంలోని రౌతుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని మండల రిసోర్స్ కేంద్రాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న తమ పిల్లలను తీసుకువచ్చి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించామని గుర్తు చేశారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు బదలాయించడంతో తమ పిల్లలకు సబ్జెక్టు టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అనంతరం ఎంపిపి ఎన్‌శ్రీరామ్మూర్తికి వినతిపత్రం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. దీనిపై స్పందించిన ఎంపిపి, మండల విద్యాశాఖ అధికారి జి.నరసింహులను పిలిపించి ఉపాధ్యాయులను నియమించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఎస్.దానయ్య గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మాట్లాడుతున్న మధుబాబు

రైతులకు అందుబాటులో ఉండి...వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్వీ మధుబాబు ఆదేశించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు, వ్యవసాయ సలహా మండలి సభ్యులకు పలు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో పంట నమోదు ప్రాముఖ్యత, డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం, జీరో వడ్డీ పంట రుణాలు కౌలు రైతులు జెఎల్‌జి గ్రూపుల పంట రుణాలు, వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువుల సరఫరా, 2023 ఖరీఫ్‌నకు ధాన్యం కొనుగోలులో రవాణా వాహనాలకు జియో ట్యాగింగ్ విధానం, ప్రస్తుత వ్యవసాయ పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తహసీల్దార్ సరోజినీ మాట్లాడుతూ ప్రతి రైతు విధిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. సమస్యలుంటే కమిటీ దష్టికి తీసుకురావచ్చునని, రైతాంగానికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం పశువైద్యాధికారి సంవర్థక శాఖలో అమలవుతున్న వివిధ పథకాలను వివరించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అలికన్ మాధవరావు మాట్లాడుతూ ఈ సమావేశంలో చర్చించిన అంశాలను పై అధికారుల దష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు ఈ సమావేశంలో వ్యవసాయాధికారి దాన కర్ణుడు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, విఎఎ త్రివేణి పలువురు రైతులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

టెక్కలి : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

టెక్కలి : ఉత్తరప్రదేశ్‌లోని హర్పూర్ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులపై పోలీసులు చేసిన దాడిని నిరసిస్తూ... బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన శుక్రవారం న్యాయవాదులు కోర్టు హాల్ ముందు నిరసన తెలిపారు. న్యాయవాదులపై దాడి అప్రజాస్వామికమన్నారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షనమే ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, న్యాయవాదులు ఖజానా వెంకటరావు, దవళ రాజేశ్వరరావు, పేడాడ బాబూరావు, పి.సాయిరాజ్, బి.కృష్ణమూర్తి, అంపోలు వైకుంఠరావు, పొట్నూరు ఆనందరావు, ఎం.గోవింద్, ధర్మరాజు, రెయ్యి ప్రభుచంద్, పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, బాలకృష్ణ పాల్గొన్నారు.

పలాస : ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదిపై పోలీసులు చేసిన దాడిని ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విశ్వేశ్వరరావు ఆధ్వర్యాన న్యాయవాదులు నిరసన తెలిపారు. విధులను బహిష్కరిస్తూ న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు.

'తమ్మినేని' ట్రస్టు సేవలు విస్తృతం

ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను అందజేస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

తమ్మినేని ఇందుమతి, శ్రీరామ్మూర్తి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా విద్య, వైద్యంతో పాటు పలు సేవా రంగాలకు విస్తృతంగా సేవలు అందిస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆమదాలవలస మండలం తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ అన్నారు. పొందూరు మండలంలోని ఆరోగ్య కేంద్రాలకు ట్రస్టు ద్వారా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ ట్రస్టు ద్వారా ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. పొందూరు ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, కింతలి, తాడివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక్కోక్కటి చొప్పున ఆక్సిజన కాన్సంట్రేటర్లను స్పీకర్ అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఒ అనురాధ, డిసిహెచ్ఒ భాస్కరరావు, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి కిల్లా నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అల్లంశెట్టి గిరి, రాంబిల్లి అప్పారావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాందాసు, వైసిపి పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్

రాష్ట్రంలో రాక్షస పాలన

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి- బూర్జ

రాష్ట్రంలోని రాక్షస పాలనకు చరమగీతం పాడాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని లాభాంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు. వైసిపిలో ఏ ఒక్కరికీ గ్యారంటీ లేదని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, సర్పంచ్ పప్పల కృష్ణ, టిడిపి నాయకులు మజ్జి శ్రీరాములునాయుడు, లంక జగన్నాథనాయుడు, హనుమంతు గోవిందరావు, పిల్ల కన్ననాయుడు, కోడి గోవిందరావు, కడగల కృష్ణ, మామిడి ప్రశాంత్, తొలగాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శని, ఆదివారాలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్ శాఖ డిఇ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ పరిధిలోని సంత మైదానం, ఆంధ్రాబ్యాంకు రద్దు, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూ కాలనీ, ఫిష్ మార్కెట్, తిలక్ నగర్, డాక్టర్ మల్లేశ్వర రోడ్డు, గున్నేసేర నగర్, పోలీసు కాలనీ, స్టేట్ బ్యాంకు లైన్, కాశీబుగ్గ బస్సు స్టేషన్, ఎస్ఎండి వెనుక, ప్యారడైజ్ వెనుక, హరిశంకర్ సినిమాహాల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రింటర్‌ను అందజేస్తున్న సభ్యులు

పోలీస్‌స్టేషన్‌కు ప్రింటర్ వితరణ

సోంపేట: స్థానిక సోంపేట పోలీస్‌స్టేషన్‌కు రోటరీ క్లబ్ ప్రతినిధులు రూ.30 వేల విలువచేసే ప్రింటర్‌ను వితరణగా బహుకరించారు. ఈ మేరకు రోటరీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రతినిధులు పి.వి.కృష్ణారావు, కుమార్‌లు డిఎస్‌పి జి.నాగేశ్వరరావు రెడ్డి చేతులమీదుగా ప్రింటర్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో సిఐ రవిప్రసాద్, ఎస్ఐ హైమావతి, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అభినందిస్తున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

'వందాన' ఆస్పత్రి సందర్శన

శ్రీకాకుళం : నగరంలోని 80 అడుగుల రోడ్డు ఉన్న వందాన ఆస్పత్రి శనివారం ప్రారంభం కానుంది. దీనికి ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడును ఆహ్వానించారు. ఎంపీ జిల్లాలో శనివారం అందుబాటులో ఉండకపోవడంతో ముందస్తుగా వందాన ఆస్పత్రిని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆస్పత్రిలో ఆధునాతన సౌకర్యాలు, రోగులకు మంచి సేవలు అందుతాయని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీని డాక్టర్లు కిరణ్‌కుమార్, డాక్టర్ సచిత్ర ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కింజరాపు హరిప్రసాద్, యనమల విజయలక్ష్మి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్, టిడిపి యువ నాయకులు కోర్ను ప్రతాప్, మెండ దాసునాయుడు, హరిబాబు, వసంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం : బెల్లుపడ త్రినాథ్‌పేటలో గంజి లక్ష్మీకి చెందిన ఇల్లు దగ్ధమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.4 వేల ఆర్థికసాయం అందజేశారు. అలగే మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి రూ.వెయ్యి, బియ్యం, కూరగాయలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లు ప్రేమ్ కుమార్, తాడి ఆది రెడ్డి, జగన్నాయకులు, టెంకా లక్ష్మి, కౌన్సిలర్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

నేడు ఐటిఐ వసతిగృహం ప్రారంభం

ప్రజాశక్తి- పలాస

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐటిఐ వసతిగృహం

పలాస డాక్టర్ వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ ఎదురుగా లయన్స్‌క్లబ్ నిధులతో నూతనంగా నిర్మించిన వసతిగృహాన్ని శనివారం ఉదయం 10 గంటలకు మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభిస్తారని ఐటిఐ ట్రస్టు చైర్మన్ డాక్టర్ కణితి హేమాచలం, కుమారుడు కణితి రాజేంద్ర, కుమార్తె శారదలు తెలిపారు. గురువారం విలేకరులతో హేమాచలం మాట్లాడుతూ తమ సోదరుడు, మాజీ ఎంపీ కణితి విశ్వనాథం మానసక పుత్రిక ఐటిఐ అని అన్నారు. ఈ ప్రాంత పేద విద్యార్థులు సాంకేతిక పరంగా అభివృద్ధి చెందేందుకు 1980 దశకంలో ప్రయివేటు ఐటిఐ ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు దారి చూపించారని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం కోట్లాది రూపాయలు విలువ చేసే ఆస్తులు, శాశ్వత భవనాలతో మాజీ సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి పాలనలో ప్రభుత్వపరం చేశారని అన్నారు. ఈ వసతిగృహ భవనం అన్ని హంగులతో పూర్తి చేశామని చెప్పారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి విశ్వనాథం కుటుంబ సభ్యులతో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, లయన్స్ ఇంటర్ నేషనల్ ట్రస్టు బోర్డు సభ్యులు ఎం.విజయకుమార్‌రాజు, లయన్స్ గవర్నర్ డాక్టర్ ఎ.గోపాలరావు, కమిషనర్ మాజీ అఫిషియో సెక్రటరీ హనుమంతు అరుణ్‌కుమార్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ డైరెక్టర్ బి.నవ్య, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు పాల్గొంటారని తెలిపారు.

ఒడియా ఉపాధ్యాయులను నియమించాలి

వినతిపత్రం అందజేస్తున్న ఒడియా లింగ్విస్టిక్ సభ్యులు

కవిటి: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యాన నడుస్తున్న మూడు గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమిక పాఠశాలల్లో వివిధ కేటగిరీల్లో ఖాళీగా ఉన్న 38 ఒడియా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఒడియా లింగ్విస్టిక్స్ మైనార్టీ సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే రెండేళ్లలో సుమారు 25 మంది ఒడియా ఉపాధ్యాయులు ఉద్యోగోన్నతి చేయనున్నారని అన్నారు. దీంతో బోధన మరింత కుంటుపడుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని వచ్చే డిఎస్‌సిలో పూర్తిస్థాయిలో ఒడియా ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ఐటిడిఎ పిఒతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒడియా లింగ్విస్టిక్ మైనారిటీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాడి, ఒడియా డిఐ దుర్గాప్రసాద్‌చౌదరి, అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలై, ఎంపిటిసి ఎస్.కృష్ణారావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చింతాడ రవి

నోటీసులపై బాబు నోరు మెదపాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

చంద్రబాబుకు వచ్చిన ఐటి నోటీసులపై ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని వైఎస్ఆర్‌సిపి ప్రచార విభాగం జోనల్ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న ప్రజాసేవ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఇటీవల ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసులపై ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడంపై దుర్మార్గపు పోకడలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసిన రూ.118 కోట్ల అవినీతిపై ఐటీ శాఖ నోటీసులు ఇస్తే దానిపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధినేత్రి దగ్గుబాటి పురందేశ్వరి, కమ్యూనిస్టులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కుమ్మక్కు రాజకీయానికి నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023లో రూ.862 కోట్లతో పార్లమెంట్ భవనాలు శాశ్వతంగా నిర్మిస్తే, అమరావతిలో 2015లో తాత్కాలిక సచివాలయం కోసం చంద్రబాబు రూ.250 కోట్లు వెచ్చించారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గడె సూరపునాయుడు, గురుగుబెల్లి జగన్నాథం, కెప్టెన్ రామారావు, అన్నెపు కష్ణ, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, మన్మధరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఫణీంద్రకుమార్

జాబ్‌కార్డుదారులకు వంద రోజుల పని

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని 38 పంచాయతీల్లో ఉపాధి హామీ ద్వారా జాబ్‌కార్డుదారులందరికీ వంద రోజులు పనికల్పించేందుకు కృషి చేయాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో క్షేత్ర సహాయకులతో, సాంకేతిక సహాయకులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనిప్రదేశంలో కనీస వసతులు కల్పించాలన్నారు. కూలీలు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్డుకు ఇరువైపుల, చెరువు గట్లపైన మొక్కలు నాటాలన్నారు. పంచాయతీ పరిధిలోని సర్పంచ్‌లను, ఎంపిటిసిలను కలిసి మరమ్మతులకు గుర్తైన మదుములు, చప్టాలు వివరాలు తెలుసుకుని నివేదిక అందజేయాలన్నారు. ఉపాధి సిబ్బంది పనుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపిడి శైలజ, ఎపిఒ అరుణ్‌కుమార్, క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, పి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

పూడికలు తొలగించాలి

ప్రజాశక్తి- పలాస

వరహాలగెడ్డను పరిశీలిస్తున్న దుర్గారావు

మండలంలోని కొత్తపారసాంబా వరహాల గెడ్డ ఛానల్, చినబాడం దగ్గర దేశిబట్టి ఛానల్ పరువును జనసేన నాయకుడు డాక్టర్ దుర్గా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశిబట్టి ఛానల్, వరహాలుగెడ్డ పూర్తిగా పిచ్చిమొక్కలతో నిండిపోయిందని, దీనివల్ల సాగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందన్నారు. భారీ వర్షాలకు పక్కన ఉన్న పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని, గత కొన్నేళ్లుగా కాలువలోని పిచ్చి మొక్కలు, పూడిక తొలగించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. వంశధార కాలువలో పూడికలు విపరీతంగా పెరిగిపోవడంతో గోపాలపురం, మహాదేవిపురం, బట్టుపాడు, బెండి,నగరంపల్లి, గుల్లలపాడు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని వంశధార, ఇరిగేషన్ అధికారులను అభ్యర్థించారు.

సన్మానిస్తున్న అచ్చెన్నాయుడు

ఉత్తమ అవార్డు గ్రహీతకు ప్రసంశలు

కోటబొమ్మాళి: మండలంలోని నిమ్మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు బడగల చిన్నారావు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు నిమ్మాడలోని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నరావు మాస్టర్ అంకిత భావంతో విధులు నిర్వహించడం వల్లే జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తంగి వెంకటరమణమూర్తి, శ్రీనివాసరావు, గోవిందరావు పాల్గొన్నారు.

జీవామృతం తయారీ

ఆమదాలవలస: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులు పంటలను పండించడానికి ఆసక్తి చూపుతున్నారని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ నక్క చిరంజీవిరావు అన్నారు. శుక్రవారం ఎల్.టు డిజిటల్ సురేష్‌తో కలిసి మాట్లాడుతూ చేపేనపేటలో సీడ్ టు సీడ్ కాంపాక్ట్ బ్లాక్‌లో ముగ్గురు రైతులతో జీవామృతం తయారు చేయించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వరి పంటలో ప్రతి రైతుతో ఈ జీవామృతాన్ని తయారు చేయించి పొలానికి వినియోగించేలా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. పంటకు జీవామృతాన్ని వినియోగించడం వల్ల నేల సారవంతంగా మారడంతో పాటు మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రైతులు రామకృష్ణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కళాశాల సమయాల్లో బస్సులు నడపాలి

కోటబొమ్మాళి: పాఠశాలలు, కాలేజీ సమయాల్లో టెక్కలి నుంచి నరసన్నపేటకు, నరసన్నపేట నుంచి టెక్కలి వెళ్లేందుకు ఆర్‌టిసి ఆర్డినరీ బస్సులు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు. సకాలంలో బస్సులు లేకపోవడంతో రోడ్లపై విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు. ఆర్‌టిసి అధికారులు విద్యార్థుల నుంచి ముందుగానే డబ్బులు తీసుకోని బస్సు పాస్సులు జారీ చేస్తున్నారు. కళాశాలలు, కాలేజీ సమయాల్లో బస్సులు రాకపోవడంతో పాసులు ఉపయోగపడడం లేదు. ఉదయం 8 నుంచి 9 గంటలలోపు రెండు వైపులా ఆర్డినరీ బస్సులు లేకపోవడంతో కొత్తపేట, హరిశ్చంద్రపురం, నిమ్మాడ, సుబ్బారావుపేట, శ్రీపురం, తర్లిపేట, జియ్యన్నపేట, చాకిపల్లి కొత్తూరు కూడళ్ల వద్ద నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు వేచి ఉంటున్నారు. ఆ సమయంలో బస్సులు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతూ ఆటోల్లో, ప్రయివేటు వాహనాల్లో పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు స్పందించి కాలేజీ, పాఠశాలల సమయాల్లో ఆర్డినరీ బస్సులు నడపాలని కోరుతున్నారు.

శ్రీపురం కూడలిలో వేచి ఉన్న విద్యార్థులు

అందుబాటులో పళ్ల మొక్కలు

ప్రజాశక్తి- రణస్థలం

సంప్రదాయ పంటలు సాగుతో పాటు పళ్ల తోటలు సాగు చేపట్టడం ద్వారా రైతులకు సంవత్సరమంతా ఆదాయం పొందవచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు అన్నారు. పళ్ల తోటల పెంపకం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునన్నారు. గ్రామీణ ప్రజలు ఆరోగ్య పరిరక్షణకు ఆహారంతో పాటు అనుబంధ పోషకాహారంగానూ ఉపయోగ పడుతుందన్నారు. దీనివల్ల శారీరంలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పళ్లల్లోని వివిధ రకాల విటమిన్లు కాలానికి అనుగుణంగా వచ్చే కొన్ని రకాల వ్యాధులకు నయం చేయడంలో సహాయపడుతుందన్నారు. ప్రకృతి పరంగా జీవవైవిధ్యాన్ని పెంపొందించేందుకు అవకాశం ఉందన్నారు. ఉద్యాన తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించేందుకు జిల్లాలోని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఉచితంగా మామిడి, జీడి మామిడి, సపోటా, నిమ్మ, కమలా, జామ వంటి పళ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న రైతులు మండలం సమీప వెంకటరావుపేట వైఎస్ఆర్ కాలనీ పక్కన తమ నర్సరీని సంప్రదించి మొక్కలు పొందవచ్చని అన్నారు. మరిన్ని వివరాలకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు 9989284817 సెల్ నంబరును సంప్రదించాలని కోరారు.

సిద్ధంగా ఉన్న మామిడి మొక్కలు

పార్టీలకతీతంగా సంక్షేమం

బూర్జ : మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

బూర్జ : పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు సిఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పి.ఎల్.దేవిపేట, నరేంద్రపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తున్నామని అనానరు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు పాల్గొన్నారు.

సోంపేటలో గడపగడపకు...

సోంపేట : సోంపేట పట్టణంలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌లు శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ సంక్షేమ పథకం అందిస్తున్నామని, అనానరు. కార్యక్రమంలో ఎంపిపిలు నిమ్మన దాసు, దేవదాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి జి.శ్రీనివాసరావు, సర్పంచ్ నగిరి ప్రభావతి, నాయకులు వెంకటరమణ, ఎర్ర రజిని, ఎస్.భాస్కరరావు, పి.కామేష్, కె.నెహ్రు, వి.కృష్ణ పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి రాధిక

సోంపేట పోలీస్‌స్టేషన్ తనిఖీ

సోంపేట: వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఎస్‌పి జి.ఆర్.రాధిక సోంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ముందుగా సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సిబ్బందితో సమీక్షించారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ సబ్ డివిజన్ డిఎస్‌పి నాగేశ్వరరావురెడ్డి, సిఐ రవిప్రసాద్, ఎస్ఐ బి.హైమావతి పాల్గొన్నారు.

ప్రజా కళలకు దిక్సూచి 'గరికపాటి'

పలాస : ప్రజాకళలకు దిక్సూచి గరికపాటి రాజారావు అని అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య జిల్లా అధ్యక్షులు సొర్ర రామారావు, కార్యదర్శి కె. సోమేశ్వరరావులు అన్నారు. శుక్రవారం పలాసలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో గరికపాటి 60వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్రాసులో చదువుకుంటున్న రోజుల్లో మార్క్సిస్టు రాజకీయాల వైపు గరికిపాటి ఆకర్షితుడయ్యారని, అందుకు ఆయన నిబద్ధతతో ప్రజల పక్షాన నిలబడ్డారని అన్నారు. స్వయంగా నాటకాలు వేసి దర్శకత్వం వహించేవారని, మా భూమి నాటికను 108 సార్లు ప్రదర్శించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కళాకారులను ఢిల్లీ వరకు తీసుకు వెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. విజయవాడలో వైద్యుడిగా ప్రజా వైద్యశాల నిర్వహించి పేదలకు ఉచిత వైద్య సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, ఐఎఫ్ఎయు జిల్లా కన్వీనరు జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం నాయకుల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాణి

అమరావతి పేరుతో దోపిడీ

టెక్కలి రూరల్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు దోపిడీ చేశారని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజధాని అమరావతి పేరుతో చంద్రబాబు చేసిన దోపిడీ బయటపడిందన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరానికే సుమారు రూ.119 కోట్లు బయటపడిందన్నారు. చంద్రబాబు హయాంలో జరిగిన పనులన్నిటిపైనా దర్యాప్తు చేస్తే... ఎమ్మెల్యే అచ్చెన్నాయుడుతో సహా మరింత మంది నాయకుల అవినీతి బయటపడుతుందని అన్నారు. చంద్రబాబు అవినీతిపై పవన్ కళ్యాణ్ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు వద్ద ప్యాకేజీ అందుకుని వైసిపిని విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో ఎంపిపి ప్రతినిధి అట్లా రాహుల్‌కుమార్, సర్పంచ్‌లు గుజ్జు మోహన్‌రెడ్డి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పోషణ మహా మాసోత్సవాలు ప్రారంభం

ఇచ్ఛాపురం: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పోషణ మహా మాసోత్సవాలు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి నాగరాణి అధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.. ఈ నెల 8వ తేదీ నుంచి పిల్లలకు 0-5 సంవత్సరాల పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలను పర్యవేక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమం సూపర్‌వైజర్ బి. సుజాత, ఎస్. నీలవేణి పలు కేంద్రాలను పరిశీలించారు.

'జగనన్నకు చెబుదాం'పై సమీక్ష

మెళియాపుట్టి : స్పందనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారునికి సమగ్ర సమాచారం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ టి. భవాని శంకర్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి ఎంఇఒ పద్మనాభరావు, మండల పరిషత్ ఎఒ తిరుపతి పట్నాయక్, హౌసింగ్ ఎఇ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సురేఖ

శ్రీకాకుళం: నిరక్షరాస్యతను నిర్మూలించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రిన్సిపాల్ పి.సురేఖ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అక్షరాస్యులైతే తమ పిల్లలు ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు దోహదపడతారని పేర్కొన్నారు. కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యాన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.చక్రపతి మాట్లాడుతూ దేశాభివృద్ధి నైపుణ్యం గల మానవనరులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కళాశాల అర్థశాస్త్ర విభాగధిపతి సిహెచ్.రామమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ కనీసం ఒక వ్యక్తిని అక్షరాస్యునిగా మార్చితే, నిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ హరిత, ఎన్‌సిసి కో-ఆర్డినేటర్ పోలినాయుడు, కామర్స్ విభాగాధిపతి హెచ్.లక్ష్మీపతి, హిందీ విభాగాధిపతి శ్రీనివాస్‌పాత్రో, తెలుగు అధ్యాపకులు పి.వి.రమణ, ఢిల్లేశ్వరరావు, వాసుదేవరావు, చిరంజీవిరావు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం

ప్రజాశక్తి - ఆమదాలవలస

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఎఫ్ఎల్ కో ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న జొన్నవలస గ్రామంలో ఆర్బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫలానా బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ వివరాలను అడిగితే అటువంటి వారికి సమాచారం ఇవ్వవద్దని సూచించారు. బ్యాంకులు ఎప్పుడు ఖాతాదారుల వివరాలను ఫోన్ చేసి తెలుసుకోవని తెలిపారు. రూపే ఎటిఎం కార్డుల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930, ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ 14448 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్సు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ జి. జయలక్ష్మి, సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేష్

ప్రారంభిస్తున్న తిరుమల చైతన్య

సైకిల్ షెడ్ ప్రారంభం

ప్రజాశక్తి- జి సిగడాం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పదుగురికీ ఆదర్శంగా నిలిచారు. విద్యార్థుల సైకిళ్లకు గూడు కల్పిస్తూ తమ మంచి మనసును చాటుకున్నారు. ఈ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. ఈ క్రమంలో సైకిళ్లు పెట్టుకోడానికి షెడ్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్నారు. అందరూ ఉన్నత స్థాయిలో ఉండటంతో తలో చేయి వేసి పనులు ప్రారంభించారు. సుమారు రూ.3.50 లక్షలను సేకరించారు. కేవలం కొద్ది రోజుల్లో షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఈ నిర్మాణాన్ని డిప్యూటి డిఇఒ తిరుమల చైతన్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, విద్యా కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - జలుమూరు

సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు ఎంపీపీ వాన గోపి సూచించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో సేంద్రీయ విధానాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. ఈ పంటను ఆహారంలో తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చున్నారు. మండలంలో ప్రతి రైతుకు ఈక్రాప్ నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బుక్క లక్ష్మణరావు, నరసన్నపేట ఎడీఏ కె రవీంద్ర భారతి, ఎంఎఓ కె సురేష్, అల్లాడ మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొన్నాన ముసలి నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి గోపి

మాట్లాడుతున్న బాలాజీ

సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలి

వజ్రపుకొత్తూరు: రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొర్నాన బాలాజీ, తమ్మినాన భాస్కర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బెండిలో విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 6,718 ఎకరాల్లో వరి పైరు సాగుకు అనుకూలంగా ఉన్నా గత నాలుగు నెలలుగా వర్షాభావ పరిస్థితులతో వంశధార శివారు భూములకు నీరు అందక వరి సాగు తగ్గిందని తెలిపారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న కారణంగా పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు ఎరువుల కోసం పాట్లు పడుతున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలలో యూరియా దొరకక మార్కెట్‌లో వ్యాపారులపై ఆధారపడి అదనంగా డబ్బులు చెల్లించే పరిస్థితి వచ్చిందని వాపోయారు. అధికారులు, నాయకులు స్పందించి రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెండి శాఖ అధ్యక్ష కార్యదర్శిలు శంకర్ రావు, గణేష్, రైతులు పాల్గొన్నారు.

పోరాటంలో ఆదర్శంగా నిలవాలి

సోంపేట : ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధిలోని రైతుల సమస్యలపై పోరాటం చేయడంలో రైతు కులం రైతులందరికీ ఆదర్శం కావాలని కన్వీనర్ జన్నెల వర ప్రసాదరావు పిలుపునిచ్చారు. కొర్లాంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ప్రతినిధి రామ్ బుడ్డి గణపతి అధ్యక్షతన రైతు కులం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రైతులకు సంబంధించి సాగునీరు, పంట కాలువలు నిర్మాణంపై అధికారులు దష్టి సారించాలని కోరారు. సకాలంలో ఎరువులు అందించాలని కోరారు. రైతాంగ సమస్యలపై రైతు కులం ఎల్లప్పుడు పోరాటం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతు కులం ఆడియో క్యాసెట్‌లను విడుదల చేశారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థి

'ఐరిస్' విద్యార్థుల ప్రతిభ

రణస్థలం రూరల్: విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన నేషనల్ లెవెల్ క్విజ్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా తలపెట్టిన పోటీల్లో మండల కేంద్రం రామతీర్థాలు రోడ్డులోని ఐరిస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభకనబరిచారని డైరెక్టర్ కొమనాపల్లి హరికృష్ణ తెలిపారు. పదో తరగతి చదువుతున్న జమున, రామచంద్ర, భాగ్యలక్ష్మి. 9వ తరగతి చదువుతున్న రూహన్ సాయి, శరణ్య, 8వ తరగతి చదువుతున్న యశ్వంత్, ధరణి, వైష్ణవి ఈ పోటీలో పాల్గొన్నారని అన్నారు. వీరిలో వ్యక్తిగత పోటీలో చిరంజీవి, రూహన్, సాయిలు బహుమతులు గెలుపొందారని పేర్కొన్నారు. విజేతలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.